

సూచనలిస్తున్న కలెక్టర్ అరుణ్‌కుమార్

# 3 లక్షల మరుగుదొడ్లు నిర్మించాలి: కలెక్టర్

జిల్లా సచివాలయం(కాకినాడ), న్యూస్‌టుడే: జిల్లాలో అన్ని గ్రామాలను 2019 సంవత్సరానికి ముందే బహిరంగ మల విసర్జన రహితంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ అరుణ్‌కుమార్ సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో జేసీ సత్యనారాయణ, జేసీ2 రాధాకృష్ణ మూర్తితో కలిసి ఆయన జిల్లాస్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో 3 లక్షల వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపారు. దీని కోసం అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. పశుసంవర్ధకశాఖ ద్వారా పశు దాణా యూనిట్లు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో పారిశుద్ధ్యాన్ని పూర్తిగా మెరుగుపర్చాలని కలెక్టర్ ఆదేశించారు. సోమవారం రాత్రి ఆయన డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

● సంయుక్త కలెక్టర్ సత్యనారాయణ సోమవారం ప్రజాసాధికార సర్వేపై అధికారులతో దూరదృశ్య సమావేశం నిర్వహించారు. ప్రజాసాధికార సర్వే మొదటి విడతను ఈనెల 10వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు.